క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం రజతోత్సవ సభ పోస్టర్ అవిష్కరించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మురళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న క్రాంతి కుమార్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. కూలీలు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్ క్రాంతి కుమార్ అన్నారు. పొదుపు ఎలా భద్రపరచుకోవాలో వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవిత, ప్రమాద బీమా,సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చెంజర్ల ఫీల్డ్ అసిస్టెంట్ మొండయ్య, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు సాగరిక, శ్రీనివాస్, కూలీలు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

చొప్పదండి: పట్టణంలోని జీఆర్ఆర్ గార్డెన్‌లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు హాజరు కానున్నట్లు తెలిపారు. రైతులు హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

పశువైద్య శిబిరం

చొప్పదండి: మండలంలోని రాగంపేటలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని డాక్టర్ సడిగె రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్, స్వప్న, నవీన్, మామిడి కనుకయ్య, గోపు జనార్దన్ రెడ్డి, బసరవేని రాజయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాస్

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో ఇటుకబట్టీ కార్మికుల పిల్లలకు స్టీల్ ప్లేట్లను ఎంఈవో శ్రీనివాస్ అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో కార్మికుల పిల్లలకు కరీంనగర్‌కు చెందిన లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశామన్నారు. జిల్లా విద్యాశాఖ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఒరిస్సా నుంచి పుస్తకాలు తెప్పించి విద్యార్థులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, వీరేశం, సురేందర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు..

చిగురుమామిడి: మండలంలోని గునుకుల పల్లె, అరకాలపల్లె క్రీడాకారులకు ఇటీవల మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు తిరుమల్ రెడ్డి టీషర్టులు పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిస్టు గాదె రఘునాథ రెడ్డి, మాజీ సర్పంచ్ గునుకుల అమూల్యమధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఏటా రెండు గ్రామాల్లోని క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందిస్తున్నామని, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించే క్రీడాపోటీల్లో పాల్గొనాలని కోరారు.

సన్మానం



మానకొండూర్‌రూరల్: మానకొండూర్ సీఐగా సంజీవ్ బాధ్యతలు చేపట్టారు. సీఐని మంగళవారం మండలంలోని నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సర్కార్ విద్యార్థుల ప్రతిభ



విష్ణువర్ధన్, ఎంపీసీ 979/1000



సౌమ్య, ఎంపీసీ, 928/1000



రామ్‌చరణ్ ఎంపీసీ 943/1000



ఆర్.ఉషశ్రీ బైపీసీ 893/1000



కె. అభిరామ్ 463/475



శ్రీవిద్య, బైపీసీ 893/1000



కీర్తి మహేశ్వరీ, ఎంపీసీ 934/1000



రామ్‌చరణ్, హెచ్ఈసీ 928/1000



చరణ్, సీఈసీ 475/500



జి.తేజస్విని, ఎంపీసీ 968/1000



టి. హర్షిని, ఎంపీసీ 958/1000



అనుదీపిక, బైపీసీ 958/1000



జి.వైష్ణవి, సీఈసీ 912/1000



మానకొండూర్‌రూరల్: కేజీబీవీ విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు



శంకరపట్నం: తల్లిదండ్రులతో మధుహాసిని బైపీసీ 989/1000



శంకరపట్నం: నబామహ్మదిని (ఎంపీసీ) 982/1000 అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సరిత

చొప్పదండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఎంపీసీలో టి. విష్ణువర్ధన్, సౌమ్య ఉత్తమ మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ జే. సంతోష్ ఎంపీసీ, ఫరూనా బైపీసీలో, ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం. వైష్ణవి మార్కులు సాధించారు.

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు కె. అభిరామ్, శ్రావణి, అభిరామ్, వర్షిత ఎంపీసీ, బైపీసీలో మాధవి, సీఈసీలో అర్చన,హెచ్ఈసీలో అఖిల్ మంచి మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సిరిచందన, బైపీసీలో జార, హెచ్ఈసీలో రామ్‌చరణ్ ఉత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆంజనేయరావు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. సీఈసీ ఫస్టియర్ సమ్మెట చరణ్, బైపీసీలో రౌతు రిత్విక్ అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. అనంతరం విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్ యాలకుర్తి రామ్‌చరణ్ మండల టాపర్‌గా నిలిచాడు. బైపీసీలో ఉషశ్రీ మంచి మార్కులు సాధించింది.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంకు చెందిన గాజుల ప్రసాద్ కూతురు మధుహాసిని బైపీసీలో మండల టాపర్‌గా నిలిచింది. మోడల్ స్కూల్ ఎంపీసీ విద్యార్థిని నబామహ్మదీ మంచి మార్కులు సాధించిందని ప్రిన్స్‌పాల్ సరిత తెలిపారు. కేజీబీవీ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 63, 66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు.

సైదాపూర్: ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిని జి. వైష్ణవి సీఈసీలో మండల టాపర్‌గా నిలిచింది.

రామడుగు: రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పుట్ట హాసిని, ఆదరవేణి వైష్ణవి, మ్యాదారం అంజనాసౌమ్య, బైపీసీలో ఎస్.జ్యోతి, జాడి హరిణి, గడ్డం నవ్య మంచి మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.మహేశ్వరి, సాయి ప్రణవి, బైపీసీలో సీహెచ్ శ్రీవిద్య, ఎం.ప్రణవి, సీఈసీలో ఈ. కార్తీక్, కె.శ్రావణి మంచి మార్కులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

మానకొండూర్ రూరల్: మండలంలోని కేజీబీవీ విద్యార్థిని ఫస్టియర్‌లో తాళ్లపల్లి రచన, పలువురు మంచి మార్కులు సాధించారని స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

వీణవంక: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గింది. సెకండియర్‌లో 68 మంది విద్యార్థులకు 25 మంది ఫస్టియర్‌లో 71 మంది విద్యార్థులకు 12 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ రాజిరెడ్డి తెలిపారు.

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సెకండియర్ ఎంపీసీలో జి తేజస్విని, తాల్లపల్లి హర్షిని, అనుదీపిక ఉత్తమ మార్కులు సాధించారు. బైపీసీలో పి అంజలి, సీఈసీలో బుర్ర మనీషా మంచి మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్ అభినందించారు.

సన్మానం



హెచ్ఎంను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ సరోజన

రామడుగు: మండలంలోని వెలిచాల జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం బి. సరోజన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సరోజనను మాజీ సర్పంచ్ వీర్ల సరోజన ఘనంగా సన్మానించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి..



నాగరాజును సన్మానిస్తున్న నాయకులు

గన్నేరువరం: కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకమైన గునుకులకొండాపూర్‌కు చెందిన లింగంపల్లి నాగరాజును మంగళవారం పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు లింగయ్య, బీజేపీ నాయకులు శంకర్, జంగపల్లి గ్రామస్తుడు లక్ష్మీనారాయణ కలిసి అభినందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడిగా నియామకం కావడం మండలానికి గర్వకారణమన్నారు.



చిగురుమామిడి: విద్యార్థులు గీసిన చిత్రాలు



జమ్మికుంట: బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు



హుజూరాబాద్: విత్తన బంతుల తయారీని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

పుడమి తల్లిని కాపాడుకోవాలి

చిగురుమామిడి: పుడమి తల్లిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిదని మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్లాస్టిక్‌ను వినియోగించొద్దని, ఇంధనాలను ఎక్కువగా మండించి వాతావరణం కలుషితం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ నర్సింహస్వామి, పి. అనురాధ, ఎం. అనితాకుమారి, కె. ప్రేమలత, వి. రవీందర్ పలువురు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రమేశ్ అధ్యక్షతన వృక్షశాస్త్రం, రసాయశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. జీవుల మనుగడకు ఆధారమైన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సహజ వనరులు తరిగిపోతుండటంతో పర్యావరణం దెబ్బతింటుందని, ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూకంపాలు, సునామీలు సంభవిస్తున్నాయని, భూ సంరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. ఓదెలుకుమార్, అధ్యాపకులు రాజేంద్రం, గణేష్, రాజ్‌కుమార్, శ్యామల, ఉమాకిరణ్, మాధవి, కిరణ్‌కుమార్, రవి, ఎల్ రవిందర్, మమత, శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్‌రాజ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని హుజూరాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. సింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ధరిత్రి దినోత్సవం నిర్వహించి పిల్లలతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీని పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు కుటుంబ సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. హెచ్ఎం శ్రీనివాస్, టీచర్లు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల అనర్థాలను తెలియజేయాలి



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌జి

హుజూరాబాద్: మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏడీసీఎస్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసులు యాంటీ డ్రగ్ కంట్రోల్ సభ్యుల మధ్య సమన్వయం కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయనున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యాసంస్థలు, ప్రజాప్రదేశాలు, సోషల్ మీడియాలో పోస్టర్లు ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచేందుకు వ్యూహాలను ఏర్పాటు చేయనున్నామని, ఆరోగ్య, విద్య, సామాజిక సంక్షేమశాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు. డ్రగ్స్ బారినపడటానికి కారణమవుతున్న సామాజిక ఆర్థిక అంశాలను గుర్తించాలన్నారు. సమావేశంలో హుజూరాబాద్ టౌన్ సీఐ జి. తిరుమల్‌గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పోలీసులు, సభ్యులు పాల్గొన్నారు.



మండు టెండలో 'ఉపాధి' పనులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో మంగళవారం మండుటెండలో కూలీలు ఉపాధిహామీ పనులు చేశారు. ఉదయమే గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో పనిప్రాంతానికి తరలించి తొమ్మిది గంటల వరకు పనులు చేయించాలని కూలీలు కోరుతున్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతిచెందడంతో ఆందోళన చెందుతున్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

జమ్మికుంట: ప్రజా సమస్యలపై పోరాటం, ఉద్యమాలు చేస్తున్నామని, కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం పట్టణంలో పార్టీ మహాసభ నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, హామీలను మరిచి సంపన్నులకు దేశ సంపద దోచి పెడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గజ్జి అయిలయ్య, సహాయ కార్యదర్శిగా గరిగె రాములు, శీలం రాజేందర్, పదకొండు మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కళ్యాణ్, మహిళా సమాఖ్య నాయకురాలు శారద, రాజేందర్, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలు విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డాన్స్ అకాడమీ నిర్వహించే మెగా చాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో ప్రోగ్రాంకు సంబంధించిన పోస్టర్, కరపత్రం ఆవిష్కరించారు. 26, 27తేదీల్లో రాష్ట్ర స్థాయి, సాంస్కృతిక పోటీలు, క్లాసికల్, వెస్ట్రన్, జానపదం, మిమిక్రీ, పోటీల్లో పాల్గొనాలని, ప్రాంత కళాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రోగ్రాంకు నిర్వాహకుడు సతీష్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



గన్నేరువరం: వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు



సైదాపూర్: డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గన్నేరువరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి విద్యార్థులకు కన్వర్షన్ విధానంలో ప్రగతి పత్రం మండల విద్యాధికారి రామయ్య, విద్యా కమిటీ చైర్మన్ రాపోలు లావణ్య అందజేశారు. వీడ్కోలు, బడిబాటకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాయిశిరీష, ప్రసన్న, ఉపాధ్యాయులు మధు, వేణుగోపాల్, అనిత, తిరుపతి, స్వరూప, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, వీరారెడ్డి, సీఆర్పీ రమేష్ పాల్గొన్నారు.

త్వరలో బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు



మాట్లాడుతున్న డీఈ ఎస్.బిచ్చ

హుజూరాబాద్: వినియోగదారులకు త్వరలో బీఎస్ఎన్ఎల్ 5 జీ సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని బీఎస్ఎన్ఎల్ హుజూరాబాద్ డీఈ ఎస్.బిచ్చ అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్‌ను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో టీసీఎస్ సహకారంతో సేవలు అందించే ప్రయత్నం చేస్తుందని, ఏప్రిల్‌ను కస్టమర్ సర్వీస్ నెలగా ప్రకటించిందన్నారు. కరీంనగర్, హుజూరాబాద్, పెద్దపల్లిలో సర్వీస్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల సూచనలు, సలహాలు తీసుకోవడంతోపాటు సమస్యలు పరిష్కరిస్తున్నామని, భారతీయ టెక్నాలజీ ఉపయోగించి సీ డాట్ ద్వారా ప్రజలకు మొబైల్ సర్వీసులను అందిస్తున్నామన్నారు. తక్కువ ధరకే ప్రజలకు సేవలందించడానికి కృషి చేస్తున్నామని, వినియోగదారులు ప్రైవేట్ సర్వీసుల కన్నా మెరుగైన సేవలు కోసం బీఎస్ఎన్ఎల్ సిమ్‌లు తీసుకోవాలని, అంతే కాకుండా వైఫై సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఏవో ఎస్. ఉపేందర్, ఎస్డీఈ ఆర్. సంతోష్, నవీన్ బాబు, విజయచందర్, విష్ణు ప్రసాద్, జి.టి.ఓ కిషన్ రాజు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇటీవల జేఈఈ మెయిన్స్‌లో రాణించిన మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిసన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి ఫలితాలు నిదర్శనమన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం సొంతమవుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్, బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్‌ను సందర్శించిన రీసెర్చ్ స్కాలర్స్



పాలక వర్గం, అధికారులతో రీసెర్చ్ స్కాలర్స్

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్‌ను ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిని మంగళవారం సందర్శించారు. మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నను కలిసి క్రయ విక్రయాలు, పత్తి ఉత్పత్తులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, గ్రేడ్-2 కార్యదర్శి రాజా, కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మిస్సింగ్ కేసు ఛేదన



పోలీసుల సమక్షంలో రవికుమార్

జమ్మికుంట: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తిని పోలీసులకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. టౌన్ సీఐ రవి తెలిపిన వివరాలు...మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి రవికుమార్ ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. భార్య దివ్య ఈ నెల 10న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. 11 రోజుల తర్వాత రవికుమార్ భార్యకు ఫోన్ చేశాడు. విషయాన్ని ఆమె పోలీసులకు తెలియజేయగా సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఏపీలోని నంద్యాలలో ఉన్నట్టు తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. పోలీసులకు రవికుమార్ భార్య దివ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు గౌస్,పోలీసులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ముంజాల సాయికుమార్ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టణంలోని కోరపల్లి రోడ్డు వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రవి వివరించారు.